జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
బుధవారం 17-9-2025 పేజీలు : 8




## ఎవరూ మత్తుకు
# బానిస కాకూడదు..

**యువత దేశానికి మార్గదర్శకంగా మెదలాలి..**

**రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఈగల్ అనే నినాదంతో మత్తును అరికట్టిస్తుంది..**

**మాదకద్రవ్య వ్యతిరేకతపై అవగాహన ర్యాలీ అభినందనీయం...**

**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), సెప్టెంబర్ 16
ఎవరు మత్తు పదార్థాలకు బానిసలు కాకూడదని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. మంగళవారం మాదకద్రవ్యాల నివారణపై అవగాహనను కల్పిస్తూ పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నుండి పెద్ద ఎత్తున యువతతో మసీదు చౌరస్తా, జెండా చౌరస్తా మీదుగా స్థానిక ఎం.బి గార్డెన్స్ వరకు పెద్దపల్లి యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాదకద్రవ్యాల నివారణ చర్యలను, సూచించారు. పెద్దపల్లి యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నివారణపై అవగాహనను కల్పిస్తూ పెద్ద సంఖ్యలో యువతను భాగస్వామ్యం చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించి అవగాహన సదస్సు సమావేశం ఏర్పాటు చేయడం అభినందనీయం అని అన్నారు. మత్తుకు ఎవరూ బానిస కావద్దని యువత దేశానికి మార్గదర్శకంగా మెదలాలని యువతకు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈగల్ అనే నినాదంతో మత్తును ప్రారదోలడానికి గట్టి సంకల్పంతో పని చేస్తున్నారని అన్నారు. యువత ముఖ్యంగా వారి తల్లిదండ్రులకు గౌరవం కల్పిస్తూ సమాజంలో గొప్ప పేరును సంపాదించాలని తెలిపారు. యువత పెడదారులు పట్టకుండా సమాజంలో ఆదర్శవంతంగా ఉండాలని ఎవరికివారు తమకు మాకెందుకులే అని అనుకోకుండా మాదకద్రవ్యాలపై ఇతరులకు అవగాహన కల్పించాలని తెలియజేశారు.

మిగతా 3లో...

# అంతర్గత విభేదాలు

కరీంనగర్ :

కరీంనగర్ రాజకీయాలు మళ్లీ హీటెక్కుతున్నాయి. కాంగ్రెసలో అంతర్గత విభేదాలు రచ్చకెక్కుతున్నాయి. కరీంనగర్ నియోజకవర్గ ఇంచార్జి గా ఉన్న బీసీ సామాజిక వర్గానికి చెందిన పురమల్ల శ్రీనివాస్‌ను బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా కొనసాగుతున్న పొన్నం ప్రభాకర్‌తో విభేధాల కారణంగా తన పదవీ కోల్పోయారు. నియోజక వర్గ ఇంచార్జి పదవీ కోసం చాలా మంది నేతలు అధిష్టాన్ని కలుస్తు నియోజకవర్గ పదవీ ఇవ్వాలని అధిష్టానం వద్ద మొరపెట్టుకుంటున్నారు. పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జిగా కొనసాగుతున్న వెలిచాల రాజేందర్ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటు అధిష్టానం వద్ద మార్కులు కొట్టేసే ప్రయత్నం చేస్తున్నారు. సుడా చైర్మన్‌గా కొనసాగుతున్న కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి పార్టీ, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లో చురుగ్గా తీసుకెళ్తున్నారు. ఇలా పార్టీ కార్యక్రమాల్లో ఎవరికి వారే యమునా తీరే అన్నట్లు పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు తప్ప అందరు కలిసి ఒకే వేదికపై కలిసిన సందర్భాలు అరుదు..





## మూడు రాచబాటలకు బాట వేసిన
# కేంద్ర మంత్రి బండి సంజయ్

**వంతెనలు, రోడ్లతో కొత్త అభివృద్ధి రాశి కరీంనగర్‌కు**

**ప్రజల కలలకు రూపం అభివృద్ధి కొత్త దిశగా**

**ఎన్నోళ్ల వాంఛల సాధన కరీంనగర్ అభివృద్ధికి మూడు మణిహారాలు**

**గన్నేరువరం నుండి సిరికొండదాకా... రోడ్ల రజతబాట**

కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 16, (ప్రజాజ్యోతి)
పోరాడి పోరాడి విసిగిపోయిన ప్రజల కల నెరవేరబోతే ఎలా ఉంటుందో సాధ్యం కాదనుకున్న పని సాధ్యమైందంటే ఎలా ఉంటుందో ఊహించని కల నిజమైతే ప్రజల ఆనందానికి అవధులుండవు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో గన్నేరువరం, కొత్తపల్లి, వేములవాడ,సిరికొండ, ఆర్నకొండ,మల్యాల ప్రాంతాల ప్రజల పరిస్థితి ఇప్పుడు సరిగ్గా అట్లాంటిదే. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ చొరవతో ఈ మూడు ప్రాంతాలకు ఊహించని తీపి కబురు చేరింది. మానేరు నదిపై హైలెవల్ వంతెన నిర్మాణానికి రూ. 77 కోట్లు, ఆర్నకొండ,మల్యాల డబుల్ రోడ్ విస్తరణ పనులకు రూ. 50 కోట్లు, వేములవాడ,సిరికొండ రోడ్డుకు రూ. 23 కోట్లు కేంద్రం ఆమోదం తెలిపింది. మొత్తం రూ. 150 కోట్లు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికే కేటాయించడం విశేషం. దశాబ్దన్నర కాలంగా గన్నేరువరం ప్రజల డిమాండ్ మానేరు నదిపై హైలెవల్ వంతెన. ప్రతి ఎన్నికలకూ ఇది ప్రధాన అజెండాగా మారింది. ధర్నాలు, రాస్తారోకోలు, బంద్‌లు చేసినా ఫలితం లేకపోయింది.

5 లో..

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్రవైద్య శిబిరం



**పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 16:** లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి ఆధ్వర్యంలో మంగళవారం పెద్దపల్లి అమర్ చంద్ కల్యాణ మండపం లో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిభిరం విజయవంతం అయినట్లు లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి అధ్యక్షులు లయన్ బోడకుంట రాంకిషన్ తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ చారిటబుల్ డాక్టర్ భాస్కర్ మడేకర్ ఐ హాస్పిటల్ రేకుర్తి చైర్మన్ కొండ వేణుమూర్తి, వైస్ చైర్మన్ లయన్ చిదుర సురేష్ సహకారంతో నిర్వహించిన ఈ నేత్ర వైద్య శిబిరంలో క్యాంపు లో 90 మంది కి పైగా వృద్దులు హాజరయ్యారన్నారు. వారిలో కంటిలో శుక్లాలు ఉండి కంటి చూపు మందగించిన 35 మందికి ఆపరేషన్ అవసరం ఉన్నట్లు గుర్తించి బస్సు లో రేకుర్తి తరలించి బుధవారం ఉదయం ఉచితంగా కంటి ఆపరేషన్లు చేసి గురువారం నాడు వారిని పెద్దపల్లి లో దిగబెట్టనున్నట్లు తెలిపారు. వీరికి వీరితో పాటు వున్న సహాయకులకు మధ్యాహ్నం భోజన సదుపాయం సమకూర్చడం జరిగిందని. అలాగే రేకుర్తి హాస్పిటల్ లో కూడా ఉచితంగా భోజనసదుపాయం కల్పించనున్నట్లు తెలిపారు. ఈ క్యాంపు లో రేకుర్తి హాస్పిటల్ సిబ్బంది ప్రభాకర్, లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి అధ్యక్షులు బోడకుంట రాంకిషన్, సెక్రటరీ లయన్ మీసాల సత్యనారాయణ, ట్రెజరర్ లయన్ మహేందర్ రావు, జోన్ చైర్ పర్సన్ లయన్ సాదుల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు లయన్ జక్కుల సాయిలు , క్లబ్ సీనియర్ సభ్యులు లయన్ కావేటి రాజగోపాల్, లయన్ బెల్లంకొండ జయపాల్ రెడ్డి, లయన్ నీలయ్య, లయన్ కటారి విజిత్ సింహ రావు , లయన్ వరాహ గిరి , లయన్ వనపర్తి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఎవరూ మత్తుకు బానిస కాకూడదు..

**యువత దేశానికి మార్గదర్శకంగా మెదలాలి..**

**రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఈగల్ అనే నినాదంతో మత్తును అరికట్టిస్తుంది..**

**మాదకద్రవ్య వ్యతిరేకతపై అవగాహన ర్యాలీ అభినందనీయం...**

**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), సెప్టెంబర్ 16**
ఎవరు మత్తు పదార్థాలకు బానిసలు కాకూడదని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. మంగళవారం మాదకద్రవ్యాల నివారణపై అవగాహనను కల్పిస్తూ పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నుండి పెద్ద ఎత్తున యువతతో మసీదు చౌరస్తా, జెండా చౌరస్తా మీదుగా స్థానిక ఎం.బి గార్డెన్స్ వరకు పెద్దపల్లి యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాదకద్రవ్యాల నివారణ చర్యలను, సూచించారు. పెద్దపల్లి యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నివారణపై అవగాహనను కల్పిస్తూ పెద్ద సంఖ్యలో యువతను భాగస్వామ్యం చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించి అవగాహన సదస్సు సమావేశం ఏర్పాటు చేయడం అభినందనీయం అని అన్నారు. మత్తుకు ఎవరూ బానిస కావద్దని యువత దేశానికి మార్గదర్శకంగా మెదలాలని యువతకు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈగల్ అనే నినాదంతో మత్తును ప్రారదోలడానికి గట్టి సంకల్పంతో పని చేస్తున్నారని అన్నారు. యువత ముఖ్యంగా వారి తల్లిదండ్రులకు గౌరవం కల్పిస్తూ సమాజంలో గొప్ప పేరును సంపాదించాలని తెలిపారు. యువత పెడదారులు పట్టకుండా సమాజంలో ఆదర్శవంతంగా ఉండాలని ఎవరికివారు తమకు మాకెందుకులే అని అనుకోకుండా




మాదకద్రవ్యాలపై ఇతరులకు అవగాహన కల్పించాలని తెలియజేశారు. పెద్దపల్లి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను అలాగే పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చేపడుతున్న మెరుగైన వైద్య సేవలను ప్రజలందరికీ వివరించారు. మత్తు అనే పదం అంటేనే భయపడే విధంగా పోలీస్ యంత్రాంగం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొంకూరి అవినాష్, యూత్ కాంగ్రెస్ పెద్దపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు ముత్యాల నరేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు, పెద్దపల్లి డిసీపీ కరుణాకర్, ఎసిపి గజ్జి కృష్ణ, మానసిక వైద్య నిపుణులు వరష్, సిఐలు ప్రవీణ్, అనిల్, ఎస్సైలు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, టి.ఎన్.జి.వో అధ్యక్షులు బొంకూరి శంకర్, పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ శ్రీధర్, మాజీ కౌన్సిలర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో యువత పాల్గొన్నారు.

# మండల స్థాయి టి. ఎల్.ఎం.మేళా

**చొప్పదండి, సెప్టెంబర్ 16(ప్రజా జ్యోతి):**
చొప్పదండి మండలం ఆర్నకొండ జడ్పీహెచ్ఎస్ లో మంగళవారం మండల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల ద్వారా బోధన అభ్యాసన ఉపకరణాల మేళ నిర్వహించారు. ఎంఈఓ మోహన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో వేణుగోపాలరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఉపాధ్యాయులు తయారు చేసిన ప్రదర్శనలను అభినందించారు. ప్రధానోపాధ్యా యుడు శ్రీనివాస్ దీక్షిత్ మాట్లాడుతూ ప్రదర్శనలలో ప్రతి సబ్జెక్టు నుంచి రెండు ప్రదర్శనలు జిల్లా స్థాయికి పంపిస్తామని తెలిపారు. మండలం నుంచి రాష్ట్రస్థాయికి ప్రదర్శనలు ఎంపిక కావాలని




ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు రాజిరెడ్డి, వివిధ సంఘాల నాయకులు ముల్కల కుమార్, శాంతి కిరణ్, రాజమౌళి, ఆనందం ,సాయన్న, హరిచరణ్, కనకయ్య, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ టెక్నో పాఠశాల విద్యార్థికి గోల్డ్ మెడల్



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, ( ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 16:** పెద్దపల్లి లోని క్రెసెంట్ పాఠశాలలో ఎస్ జి ఎఫ్ నిర్వహించిన జోనల్ స్థాయి 200 మీ.రన్నింగ్ పోటీల్లో కాకతీయ టెక్నో పాఠశాలకు చెందిన సి హెచ్. రితేష్ (8వ )బంగారు పతకం సాధించి జిల్లా స్థాయికి ఎన్నికయ్యాడు. వీరిని పాఠశాల కరెస్పాండెంట్ వెలిశోజు శ్రీధర్ ఇంచార్జ్ స్వాతి ఉపాధ్యాయులు వినోద్,పి ఇ టి ఖాజిమ్ లు అభినందించారు.

# దివ్యాంగులను అడుగడుగునా మోసంచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు పెర్క సాగర్..**

**పెద్దపల్లి జిల్లాప్రతినిధి,,(ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 16:**



అధిక పెన్షన్ల ఆశచూపి దివ్యాంగులను అడుగడుగునా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షుడు పెర్క సాగర్ మంగళవారం ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దివ్యాంగులకు, ఒంటరి మహిళలకు, వృద్దులకు, వితంతువులకు రూ.6వేల వరకు, కండరాల క్షీణతతో బాధపడుతున్న వారికి రూ.15వేల వరకు పెన్షన్లు పెంచుతామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. రెండేళ్ళు కావస్తున్న పెన్షన్ల పెంపు ముచ్చట ఎత్తకుండా, దివ్యాంగుల ఊసురు పోసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైన దివ్యాంగుల పట్ల కనికరం చూపి ఇచ్చినమాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా అన్ని తహశీల్దారు కార్యాలయాల్లో వినతిపత్రాలు సమర్పించడం జరిగిందని, ప్రభుత్వం అనుకూలంగా స్పందించని పక్షంలో రాష్ట్రవ్యాప్త ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని సాగర్ హెచ్చరించారు.

# శ్రీవాణిలో విజయ్ కుమార్ వర్ధంతి

**సుల్తానాబాద్, సెప్టెంబర్ 16(ప్రజాజ్యోతి):**



మండల కేంద్రంలోని శ్రీవాణి జూనియర్ కళాశాలలో రేకులపల్లి విజయ్ కుమార్ ఐదవ వర్ధంతి సభను నిర్వహించారు. శ్రీవాణి విద్యా సంస్థల వ్యవస్థాపకులు స్వర్గీయ రేకులపల్లి విజయ్ కుమార్ వర్ధంతి సభ కార్యక్రమానికి శ్రీవాణి కళాశాల ల చైర్మన్ డాక్టర్ రేకులపల్లి విజయ హాజరై విజయ్ కుమార్ ఆశయాలు ముందుకు తీసుకెళ్తూ కళాశాలలో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధిస్తున్నందుకు విద్యార్థులను అధ్యాపక బృందాన్ని అభినందించారు. కళాశాల డైరెక్టర్ రేకులపల్లి సుష్మ విజయ్ కుమార్ చిత్రపటానికి నివాళులర్పించి విద్యార్థులకు పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీవాణి డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపల్ బండారి కమలాకర్ శ్రీవాణి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బాలు అధ్యాపక అధ్యాపకేతర బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నవోదయ దరఖాస్తుల గడువు సెప్టెంబర్ 23

**చొప్పదండి, సెప్టెంబర్ 16(ప్రజా జ్యోతి):**
చొప్పదండి జవహర్ నవోదయ విద్యాలయంలో 9,11 తరగతిలో మిగిలిన సీట్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఇన్చార్జి ప్రిన్సిపాల్ కే. బ్రహ్మానంద రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చునని, చివరి తేదీ సెప్టెంబర్ 23 అని పేర్కొన్నారు. 2025- 26 విద్యా సంవత్సరంలో 8,10 తరగతులు చదువుతున్న విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు.

## మానేరు వాగులో చిక్కుకున్న ఇసుక ట్రాక్టర్లు

### స్థానికుల సహాయంతో బయటపడ్డ పదిమంది కార్మికులు

**సుల్తానాబాద్, సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి):**



మండలంలోని గట్టెపల్లి మానేరు వాగులో ఇసుక ట్రాక్టర్లు చిక్కుకోవడంతో పదిమంది కార్మికులు వాగులో ఇరుక్కుపోయారు. మంగళవారం ఉదయం ఇసుక తీసుకు వచ్చేందుకు గ్రామానికి చెందిన మూడు ట్రాక్టర్ యజమానులు తమ ట్రాక్టర్లతో వాగులోకి వెళ్లడంతో ఒకేసారి వాగులో వరద పెరగడంతో ఇసుక నింపుతు న్న కార్మికులు ఓమహిళతోపాటు వాగులో చిక్కుకుపోయారు. కార్మికులు లబోదిబోమంటూ గగ్గోలు పెట్టారు. ట్రాక్టర్ యజమా నులు గ్రామస్తులకు సమాచారం అందించడంతో తాళ్ల సహాయంతో వాగులోకి వచ్చిన గ్రామస్తులు కార్మికులు రక్షించారు. దీంతో పదిమంది కార్మికులు ఊపిరి పీల్చుకున్నారు. పెద్ద ప్రమాదం తప్పిందని గ్రామస్తులు చర్చించుకున్నారు.

## ఇన్చార్జి తాహసిల్దార్ కలిసిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు

**సుల్తానాబాద్ సెప్టెంబర్ 16(ప్రజా జ్యోతి)**



ఇటీవల సుల్తానాబాద్ ఇన్చార్జ్ తహసీల్దార్ గా బాధ్యతలు స్వీక రించిన రాకేష్ ని కాంగ్రెస్ పార్టీ సుల్తానాబాద్ యువ నాయకులు అంతటి సాగర్ గౌడ్,అంతటి అభినవ్ గౌడ్ మర్యాద పూర్వ కంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. వారితో పాటు చిన్నకల్వల మాజీ సర్పంచ్, ఏరుకొండ రమేష్ గౌడ్ ఉన్నారు.

## వసతి గృహాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



**చొప్పదండి, సెప్టెంబర్ 16(ప్రజా జ్యోతి):**
చొప్పదండి లోని సమీకృత బాలుర వసతిగృహం, సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలను జిల్లా అదనపు కలెక్టర్ తానాజీ వాకడే మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. వసతి గదులను టాయిలెట్లను పరిశీలించారు. శిథిలావస్థలో ఉన్న భవ నాలు వెంటనే తొలగించాలని, టాయిలెట్లకు సంబంధించిన మర మ్మతు పనులు వెంటనే చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ కమిషనర్ నాగరాజు,తాసిల్దార్ నవీన్ కుమార్, ఆర్ఐ త్రిపాల్ సింగ్, ఎంపీడీవో వేణుగోపాలరావు, ఎంపీఓ రాజగోపాల్ రెడ్డి, మున్సిపల్ ఏఈ నరేష్, ఇన్చార్జి సానిటరీ ఇన్స్పె క్టర్ అంజయ్య,వార్డుఅధికారులు,హాస్టల్ వార్డెన్లు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన గొల్లపల్లి విద్యార్థులు

**ఎల్లారెడ్డిపేట ప్రజా జ్యోతి (సెప్టెంబర్ 16)**
ఎల్లారెడ్డిపేట మండలం కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం రోజు భారతీయ ఫౌండేషన్ వారు నిర్వహించిన ఇంగ్లీష్ సబ్జెక్టులో మండల స్థాయిలో ఎస్సే రైటింగ్ కాంపిటేషన్ మరియు డిబేట్ కాంపిటేషన్ నిర్వహించడం జరిగింది. ఇట్టి కాంపిటేషన్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాచర్ల గొల్లపల్లి విద్యార్థులు ఎస్సె రైటింగ్ లో త్రిపుర ,జి శ్రీ వేణి రెడ్డి ,సహస్ర ,మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించి జిల్లా స్థాయికి ఎంపిక కావడం జరిగింది .జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళీధర్ మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడి అరెస్టు

### మూడు కేసు లలో 23. 6 గ్రామ్స్ బంగారం,

### 45 తులాల వెండి వాటి విలువ 1, 93,000 రూపాయలు స్వాధీనం చేసుకున్న పోలపోలీసులు

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), సెప్టెంబర్ 16:**
జల్సాలకు అలవాటుపడి వరుసగా దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు మంగళవారం గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో డీసీపీ కరుణాకర్ నిందితుడి అరెస్టు వివరాలు డిసిపి కరుణాకర్ వెల్లడించారు. నిందితుని వివరాలు: కవ్వం పల్లి అరుణ్ కుమార్ తండ్రి రాజయ్య, 23 సంవత్సరాలు, కులం ఎస్సీ మాదిగ, రమేష్ నగర్, గోదావరిఖని. స్వాధీనం చేసుకొన్నా వాటి వివరాలు: 23. 6 గ్రామ్స్ బంగారం దాని విలువ 1, 71,000, 45 తులాల వెండి దాని విలువ 22,000 తోపాటు నగదు 500 గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో సెప్టెంబర్ 10 11 తేదీలలో విఠల్ నగర్ లో రాత్రి పూట ఇండ్లలో గుర్తి తెలియని వ్యక్తి దొంగతనలకు పాల్పడినారు అని బాధితులు ఫిర్యాదు చేయగా గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి, ఎస్ ఐ లు, క్రైమ్ పార్టీ సిబ్బంది తో టీమ్ లుగా ఏర్పాటు చేసి నిందితుని కోసం గాలింపు చర్యలు చేపట్టగా దానిలో భాగంగా ఈరోజు 5- ఇన్ క్లైన్ ప్రాంతంలో అనుమానాస్పదంగా ఒక వ్యక్తి తిరుగుతున్నాడని నమ్మదగిన సమాచారం మేరకు సిఐ సిబ్బందితో కలిసి అక్కడకి వెళ్లగా పోలీసు వారిని చూసి పారిపోవడానికి ప్రయత్నిస్తున్న వ్యక్తిని పట్టుకుని అతని తనిఖీ చేయగా బంగారు, వెండి వస్తువులు, నగదు లభించగా వాటి గురించి వివరాలు అడగగా అతని పేరు కవ్వం పల్లి అరుణ్ కుమార్ అని తన వద్ద ఉన్నవీ గత రెండు రోజుల క్రితం గోదావరిఖని విటల్ నగర్ లో దొంగతనం చేసిన ఆభరణాలని అవి అమ్మడానికి వెళుతున్నానని తెలపడం జరిగింది. వెంటనే నిందితుడిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ తరలించి అరెస్ట్ చేసి రిమాండ్ తరలిస్తున్నట్లు డిసిపి తెలిపారు. నిందితుడు ఒక్కడే దొంగతనాలకు పాల్పడిన ఇతనికి ఎవరైనా సహకరించారా అనేది విచారణ జరుగుతుంది. సాంకేతిక పరంగా కూడా ఆధారాలు సేకరించి నిండి తునికి ఒకవేళ సహకరించినట్లయితే వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వివరాల్లోకి




వెళితే.... నిందితుడు కవ్వం పల్లి అరుణ్ కుమార్, డిగ్రీ స్టూడెంట్. నిందితుడు చెడు అలవాట్లకు బానిసగా మారి జల్సాల కోసం సులభంగా డబ్బులు సంపాదించడం కోసం దొంగతనాలకు పాల్పడుతున్నాడు. దానిలో భాగంగా విటల్ నగర్ ప్రాంతంలో అర్ధరాత్రి సమయంలో తిరుగుతూ తాళం వేసిన ఇళ్లను గుర్తించి వెనుక డోర్ నుంచి లోపలికి వెళ్లి ఇంట్లో ఉన్న విలువైన వస్తువులను దొంగతనాలు పాల్పడుతున్నాడు. దొంగతనం చేసిన వస్తువును అమ్మగా వచ్చిన డబ్బులతో జల్సాలు చేస్తూన్నాడు.

**ప్రజలకు పోలీస్ వారి విజ్ఞప్తి:**
రాబోయే దసరా సెలవుల సందర్భంగా విహారయాత్రలకు, బంధువుల ఇళ్లకు వెళ్లేవారు తప్పకుండా పోలీస్ వారికి సమాచారం అందించాలి. బయటకు వెళ్ళేటప్పుడు మీమీ ఇండ్లలో ఉన్నటువంటి విలువైన వస్తువులను ఇండ్లలో వదిలి వెళ్ళకూడదు. లాకర్లో గాని, బ్యాంక్ లలో భద్రంగా ఉంచుకోవాలి. మీ చుట్టుపక్కల వారికి సమాచారం ఇచ్చి ఇంటిని గమనిస్తూ ఉండాలని తెలపాలి. అదే విధంగా పోలీసు వారికి సమాచారం అందించినట్లయితే మీ మీ ప్రాంతాలలో పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుంది అని డీసీపీ తెలిపారు. దొంగతనం కేసులో నిందితుని పట్టుకోవడం కోసం కృషి చేసిన ఎస్ఐ అనూష, క్రైమ్ పార్టీ హెడ్ కానిస్టేబుల్ రమేష్, సదానందం, కానిస్టేబుళ్లు మధు కర్, మధుసూదన్, రమేష్ లకు క్యాష్ రివార్డ్ అందజేసి డిసిపి అభినందించారు

# ఆత్మరక్షణకు, క్రమశిక్షణకు కరాటే దోహదపడుతుంది

### సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమత ఫౌండేషన్ చైర్మన్ దుర్గం నగేష్



**ఎన్టిపిసి ,(ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 16:**
ఆత్మరక్షణకు, క్రమశిక్షణకు కరాటే దోహదపడుతుందని ప్రతి ఒక్కరు కరాటే నేర్చుకోవాలని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ అన్నారు. మంగళవారం స్థానిక అన్నపూర్ణ కాలనీలోని యుపిఎస్ దుర్గయ్య పల్లె పాఠశాలలో సమతా సైనిక దళ్ టి పి సి కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 14న హైదరాబాదులో జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో గెలుపొందిన విజేతలకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి దుర్గం ప్రమీల నగేష్ దంపతులు హాజరై బ్లాక్ బెల్ట్ గ్రాండ్ ఛాంపియన్షిప్ 2025 గెలుపొందిన మల్లెపల్లి మల్లేపల్లి మంజునాథ్ ను, మరో విజేత శ్రీవల్లిని, కరాటే కోచ్ రాము మాస్టర్ లను శాలువాతో ఘనంగా సన్మానించారు. మిగతా బంగారు, రజత, కాంస్య పథకాలు సాధించిన విజేతలను అభినందిస్తూ స్వీట్లు తినిపించారు. అనంతరం మాట్లాడుతూ మనిషి శారీరకంగా మానసికంగా ఉత్సాహంగా ఉండడానికి ఆటలు ఆడటం నేర్చుకోవడం ఆరోగ్యానికి చాలా మంచిదని అన్నారు. అలాగే కరాటే నేర్చుకోవడం వల్ల ఆరోగ్యంతో పాటు ఆత్మరక్షణకు ఆయుధంలా ఉపయోగపడుతుం దని చెప్పారు. విద్యార్థులు,యువతులు, మహిళలు ఖచ్చితంగా కరాటే నేర్చుకోవాలని తెలియజేశారు. మల్లేపల్లి మంజునాథ్ జాతీయస్థాయి కరాటే పోటీల్లో ఛాంపియన్షిప్ సాధించినందుకు గర్వంగా ఉందన్నారు. శిక్షకులు క్రమశిక్షణ, పట్టుదలతో కృషి చేస్తే అందరికీ ఇలాంటి అవకాశాలు వస్తాయని తెలిపారు. తాము భారత రాజ్యాంగ నిర్మాత స్పూర్తితో పే బ్యాక్ టు ద సొసైటీ నినాదంతో నిరుపేదలకు విద్య వైద్యం ఉపాధి మొదలైన అంశాల మీద పనిచేస్తున్నామన్నారు.. విద్యార్థులలో ప్రోత్సహిస్తే మరింత ముందుకెళ్లే అవకాశం ఉంటుందన్నారు. విద్యార్థులకు సమతా ఫౌండేషన్ సమతా సైనిక్ దళ్ ద్వారా ఎల్లప్పుడూ అండగా ఉంటామని మరోసారి ఇచ్చారు. అనంతరం కరాటే కోచ్ రాము మాస్టర్ మాట్లాడుతూ సమతా సైనిక దళ్, సమతా ఫౌండేషన్ చైర్మన్ దంపతులు దుర్గం ప్రమీల నగేష్ లు మా విద్యార్థులను మమ్మల్ని ప్రోత్సహించి సన్మానించినందుకు కృతజ్ఞతలు తెలిపారు, పట్టుదల, క్రమశిక్షణతో నిరంతరం కష్టపడితే ప్రతి ఒక్కరూ విజేతలుగా నిలుస్తారని తెలిపారు, మానసిక ఉల్లాసానికి, శారీరక దృఢత్వానికి, మంచి ఆరోగ్యానికి, కరాటే దోహదం చేస్తుంది కనుక. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు చదువుతోపాటు కరాటే, క్రీడలను, ప్రోత్సహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక దళ్ పెద్దపల్లి జిల్లా నాయకులు కుమ్మరి యువరాజ్, చీమల ఆనంద్, జిమ్మిడి అశోక్ విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ అండ్ పిసి సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి

## సింగరేణి సెక్యూరిటీ జి ఎం లక్ష్మీనారాయణ

**గోదావరిఖని , సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి)**
సింగరేణిలో పనిచేస్తున్న ఎస్ అండ్ పిసి సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సంస్థ సెక్యూరిటీ జీఎం లక్ష్మీనారాయణ విజ్ఞప్తి చేశారు.మంగళవారం ఆర్ జీవన్ జీఎం కార్యాలయంలో ఎస్ అండ్ పి సి డిపార్ట్ మెంట్ అధికారులతో అర్జీ1,2,3,శ్రీరాంపూర్,మందమర్రి,బెల్లంపల్లి ఏరియాల సెక్యూరిటీ అధికారులతో సింగరేణి సెక్యూరిటి జీఎం సిహెచ్ లక్ష్మి నారాయణ సమీక్షా సమావేశం నిర్వహించారు.ముందుగా అర్జీ1 జియం లలిత్ కుమార్ జీఎం సెక్యూరిటి శాలువాతో సత్కరించారు.పుష్ప గుచ్చం అందజేశారు.ఈ సందర్భంగా సెక్యూరిటి జీఎం మాట్లాడుతూ సెక్యూరిటి సిబ్బంది సెల్ పోను వినియోగాన్ని తగ్గించాలని,విధులను సక్రమంగా నిర్వహించాలని,చెక్ పోస్ట్ లలో లైటింగ్,పరిసరాలలో చెట్ల పొదలు లేకుండా చదునుగా ఉండేలా చూడాలన్నారు.ఎప్పటి కప్పుడు అప్రమత్తంగా ఉంటూ దొంగతనాలు జరగకుండా విధులను క్రమ శిక్షణతో నిర్వహించాలని,గనులలోని స్టోర్స్ లను ఏరియా సెక్యూరిటి అధికారి సర్ప్రైజ్ ఇన్స్ స్పెక్షన్ చేయాలని,స్టోర్స్ లలో దృడమైన తలుపులను ఏర్పాటు చేయాలని,స్టోర్ చుట్టూ లైటింగ్ ఏర్పాట్లు చేయాలని,ఏరియాలో అవసరమైన స్థలాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని,




ఏరియాలో ఎక్కడైనా ఏదైనా సమస్య గాని,దొంగతనాలు గాని జరిగిన వెంటనే సంబందిత అధికారులకు సమాచారం అందించాలని,దొంగతనాల నివారణకు విధులను పకడ్బందిగా నిర్వహించాలని,సింగరేణి ఆస్తులను కాపాడటంలో ఎస్అండ్ పిసి డిపార్ట్ మెంట్ చురుకుగా ఉండాలని,డిపార్ట్ మెంట్లో రానున్న రోజులలో చేపట్టాల్సిన ప్రణాలికల పై చర్చించారు.ఈ కార్యక్రమంలో అర్జీ.1,2,3, శ్రీరాంపూర్,మందమర్రి,బెల్లంపల్లి ఏరియాల సెక్యూరిటి అధికారులు వీరా రెడ్డి,షరీఫ్, షబీరుద్దీన్,జక్కా రెడ్డి,రవి,శ్రీధర్ పాల్గొన్నారు.

# ‘ఆర్చ్ డిబ్రాంచింగ్’, ‘ఫ్రోజెన్ ఎలిఫెంట్ ట్రంక్’ పద్ధతులతో ప్రాణరక్షణ

- నాగయ్య ప్రాణరక్షణలో హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ అద్భుతం
- జీవితాంతం వైద్యులకు రుణపడి ఉంటాను” : నాగయ్య

సీనియర్ కన్సల్టెంట్ కార్డియోథొరాసిక్ సర్జన్ డాక్టర్ విక్రమ్ రెడ్డి ఐరా




**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 16, (ప్రజాజ్యోతి)**
యశోద హాస్పిటల్స్, హైటెక్ సిటీ బ్రాంచ్‌లో కరీంనగర్‌కు చెందిన 64 ఏళ్ల నాగయ్య కి అరుదైన గుండె-రక్తనాళ శస్త్రచికిత్స విజయవంతమైందని, అయోర్టిక్ ఆర్చ్ వద్ద పెద్ద అనూరిజంతో ప్రాణాంతక స్థితిలో ఉన్న నాగయ్య నేరెల్ల అనే వ్యక్తిని ‘ఆర్చ్ డిబ్రాంచింగ్’, ‘ఫ్రోజెన్ ఎలిఫెంట్ ట్రంక్’ అనే అత్యంత క్లిష్టమైన పద్ధతుల ద్వారా కాపాడినట్లు సీనియర్ కన్సల్టెంట్ కార్డియోథొరాసిక్ సర్జన్ డాక్టర్ విక్రమ్ రెడ్డి ఐరా తెలిపారు.మంగళవారం నగరంలోని యశోద హాస్పిటల్ బ్రాంచ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. నాగయ్య కి నిరంతర దగ్గు, గొంతు బొంగురుపోవడం, ఛాతీ నొప్పి వంటి లక్షణాలు ఉన్నాయని తెలిపారు. పరీక్షల్లో అయోర్టిక్ ఆర్చ్ వద్ద పెద్ద సాక్యులర్ అనూరిజం ఉందని, ఇది చీలితే ప్రాణాలకే ప్రమాదమని గుర్తించామన్నారు. జూన్ 7న తమ బృందం ఈ అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేసిందని వివరించారు. ఈ పద్ధతిలో రక్తనాళాన్ని పునరుద్ధరించి సాధారణ రక్తప్రవాహాన్ని పునరుద్ధరించవచ్చని, ఇది అత్యంత సాంకేతిక నైపుణ్యం, సమన్వయం అవసరమయ్యే ఆపరేషన్ అని తెలిపారు. శస్త్రచికిత్స అనంతరం రోగి వేగంగా కోలుకుని, ఎలాంటి సమస్యలు లేకుండా జూన్ 12న డిశ్చార్జ్ అయ్యాడని వివరించారు. ఈ విజయానికి తమ కార్డియోథొరాసిక్, అనస్థీషియా, ఐసీయూ, నర్సింగ్ బృందాల సమిష్టి కృషి కారణమని చెప్పారు.

**యశోద వైద్యులకే నా కృతజ్ఞతలు..**
శస్త్రచికిత్స తర్వాత కోలుకున్న నాగయ్య నేరెల్ల మాట్లాడుతూ, కొన్ని నెలలుగా రక్తపోటుతో పాటు దగ్గు, గొంతు బొంగురుపోవడం, ఛాతీ నొప్పి సమస్యలు వేధించాయని చెప్పారు. అనూరిజం ఉన్నట్లు తెలిసినప్పుడు తాను, తన కుటుంబం భయపడ్డామని, అయితే డాక్టర్ విక్రమ్ రెడ్డి ఐరా, డాక్టర్ శివ శంకర రెడ్డి తలపరెడ్డి ధైర్యం చెప్పారని వివరించారు. ఈ రోజు ఆరోగ్యంగా మాట్లాడగలుగుతున్నానంటే యశోద వైద్యుల శ్రద్ధ, నైపుణ్యమే కారణమని, వారికి జీవితాంతం రుణపడి ఉంటానని భావోద్వేగంగా చెప్పారు. తనలాంటి సమస్యలున్న వారు చిన్న లక్షణాలను కూడా నిర్లక్ష్యం చేయవద్దని, సమయానికి సరైన వైద్యం ఉంటే ఎలాంటి సమస్యనైనా జయించవచ్చని సలహా ఇచ్చారు.

**కొత్త జీవితం ఇచ్చిన యశోద..**
నాగయ్య కుమారుడు డాక్టర్ వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ, తమ కుటుంబం మొదట తమ తండ్రికి సాధారణ రక్తపోటు సమస్యగా భావించిందని, కానీ లక్షణాలు పెరగడంతో ఆసుపత్రికి వెళ్లామని తెలిపారు. ఆపరేషన్ తప్ప వేరే మార్గం లేదని వైద్యులు చెప్పినప్పుడు కుటుంబం మొత్తం గందరగోళానికి గురైందని, అయితే యశోద వైద్యులు ధైర్యం చెప్పారని వెల్లడించారు. డాక్టర్ విక్రమ్ రెడ్డి ఐరా, డాక్టర్ శివ శంకర రెడ్డి తలపరెడ్డితో పాటు కార్డియోథొరాసిక్ బృందం, అనస్థీషియా, ఐసీయూ సిబ్బందికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. యశోద హాస్పిటల్స్ ఆధునిక సాంకేతికత, వైద్యుల అద్భుత నైపుణ్యం వల్లే తమ తండ్రి కొత్త జీవితం పొందారని చెప్పారు.ఈ సమావేశంలో యశోద హాస్పిటల్ సిబ్బంది వైద్యులు పాల్గొన్నారు.

# పోషణ్ బి, పడాయి బి శిక్షణ కార్యక్రమం ప్రారంభం



**తంగళ్ళపల్లి సెప్టెంబర్ 16: (ప్రజాజ్యోతి)**
సిరిసిల్ల ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో పోషణ్ భి , పడాయి భి శిక్షణ కార్యక్రమాలలో భాగంగా అంగన్వాడీ టీచర్లకు మూడు రోజుల శిక్షణ ప్రారంభమైంది. తంగళ్ళపల్లి మండలంలోని బద్దెనపల్లి ఎస్.ఎస్. గార్డెన్ ఫంక్షన్ హాల్లో సోమవారం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ శిక్షణలో దివ్యాంగ పిల్లలను గుర్తించే విధానం, వారికి అంగన్వాడీ కేంద్రాలలో అందించాల్సిన సేవలు, ఐదు సంవత్సరాల లోపు పిల్లల బరువు, ఎత్తు కొలతలు తీసే పద్ధతులు, పోషకాహారం మరియు పూర్వ ప్రాథమిక విద్యకు సంబంధించిన అంశాలు చర్చించబడ్డాయి. సిడిపిఓ జి. ఉమారాణి మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమాలు మూడు రోజులు కొనసాగుతాయని తెలిపారు. జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజ్యం ఈ కార్యక్రమానికి హాజరై అంగన్వాడీ కేంద్రాలలో రోజువారీగా అందించే సేవలు, బాలింతలకు అందించాల్సిన సౌకర్యాలు, పోషకాహారం ప్రాముఖ్యతపై వివరించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు సుస్మిత, అంజలి అరవింద్, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ బాలకిషన్‌తో పాటు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# ప్రజలకు వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం వహించరాదు

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్ - 16 (ప్రజాజ్యోతి)**



ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం వహించవద్దని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. మంగళ వారం ఇల్లంతకుంట మండలం పెద్దలింగా పూర్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని విభాగాలు, వార్డులను పరిశీలించి, సిబ్బంది హాజరు వివరాలు, రిజిస్టర్, ఫార్మసీ తదితర అంశాలపై ఆరా తీశారు. ప్రతి రోజూ ఆసుపత్రికి వైద్యం కోసం ఎందరు వస్తున్నారో ఆరా తీశారు. ఆరోగ్య కేంద్రంలో అందిస్తున్న వైద్య సేవల తీరుపై ఆసుపత్రికి వచ్చిన రోగులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం కలెక్టర్ మాట్లాడారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు అందుబాటులో ఉండాలని, సిబ్బంది సమయపాలన ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. అందుబాటులో లేని సిబ్బంది పట్ల తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ దవాఖానల్లో అందించే సేవలపై అవగాహన కల్పించాలని, ప్రసవాలు జరిగేలా చూడాలని ఆదేశించారు.

**గ్యాస్ స్టవ్ పైనే మధ్యాహ్న భోజనం తయారుచేయాలి**

**జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తనిఖీలో కలెక్టర్**

పెద్దలింగాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన సమయంలో పాఠశాలకు వెళ్లిన కలెక్టర్ విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. ఎంత మంది విద్యార్థులు ఉన్నార? ఎంత మంది ఉపాధ్యాయులు ఉన్నారు? అనే వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. తరగతి గదులను సందర్శించి, ఎన్ని ఎల్ఈడీ ప్యానెల్స్ వివరాలను ఆరా తీశారు. తప్పనిసరిగా మధ్యాహ్న భోజనం గ్యాస్ స్టౌలపై మాత్రమే తయారు చేయాలని ఆదేశించారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం సిద్ధం చేయాలని సూచించారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టీ బోధించాలని తెలిపారు.

## సిరిసిల్ల టాస్క్ రీజనల్ సెంటర్లో పలు టెక్నికల్ కోర్సులకు శిక్షణ

**ఉపాధి కల్పనాధికారి రాఘవేందర్**

**డిగ్రీ పాసైన అభ్యర్థులు సెప్టెంబర్ 20 లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి**

**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్, 16( ప్రజా జ్యోతి)** టాస్క్ రీజనల్ సెంటర్లో పలు టెక్నికల్ కోర్సులకు శిక్షణ అందిస్తున్నామని ఉపాధి కల్పనాధికారి రాఘవేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో గ్రంథాలయ కార్యాలయం లో ఉన్న టాస్క్ రీజనల్ సెంటర్ నందు పలు టెక్నికల్ కోర్సులకు ఉచితంగా శిక్షణఅందిస్తున్నామని తెలిపారు. జావా వెబ్ డెవలప్మెంట్ పైథాన్ సి ,సి ౦౦ ,హెచ్ టి ఎం ఎల్ , సి ఎస్ ఎస్ ,జావా స్క్రిప్ట్, టాలీ విత్ జీఎస్టి, ఆప్టిట్యూడ్ రీజనింగ్ సాఫ్ట్ స్కిల్స్‌లి పై కోచింగ్ అందిస్తామని తెలిపారు.జిల్లాలో ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత సాధించిన ఆసక్తి గల నిరుద్యోగ యువతీ యువకులు సెప్టెంబర్ 20 లోపు టాస్క్ సెంటర్ నందు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని , టాస్క్ నందు శిక్షణ పొందిన అభ్యర్థులకు మంచి ప్యాకేజీలతో ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇతర వివరాలకు 7075522671, 9533308928 నెంబర్ నందు సంప్రదించాలని ఆయన ప్రకటనలో పేర్కొన్నారు.

## నాణ్యత పాటించని హెూటలుపై చర్యలు తీసుకోవాలి

**కమీషనరుకు స్థానికుల ఫిర్యాదు..**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), సెప్టెంబర్ 14:**



నాణ్యతాప్రమాణాలు పాటించ కుండా అపరిశుభ్ర వాతావరణంలో తినుపదార్థాలను తయారు చేస్తున్న హెూటలుపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పట్టణానికి చెందిన పలువురు మున్సిపల్ కమీషనరు ఆకుల వెంకటేష్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 11వ వార్డు పరిధిలోని రంగంపల్లి ప్రధాన రహదారి పక్కనే కొంతకాలంగా తాజ్ బాబా హెూటల్ నడిపిస్తున్నారని, హెూటల్ నుండి వెలువడుతున్న వ్యర్థాలను రోడ్డుపైకి మరలిస్తున్నాడని తెలిపారు. మున్సిపల్ రోడ్డును ఆక్రమించుకొని హెూటల్ సామాను ఏర్పాటు చేసుకున్నాడని తెలిపారు. కట్టెలపొయ్యి వినియోగించడం వల్ల వచ్చే పొగ గృహ సముదాయాల్లోకి చేరి కాలనీవాసులను ఇబ్బందులకు గురిచేస్తోందని వాపోయారు. ఇదేవిషయమై హెూటల్ యజమానికి పలుమార్లు తెలిపినప్పటికీ పట్టించుకో కుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని, తనకు రాజకీయ నాయకుల అండదండలు ఉన్నాయని తనను ఎవరూ ఏమీచేయ లేరంటూ కాలనీవాసులను బెదిరింపులకు గురిచేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో కాలనీవాసులు వెంకటేష్, అన్నపూర్ణ, లక్ష్మి, కుపేందర్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రం లో మాదిగల ఆత్మీయ సమ్మేళనం

**- కదిలిన మండల నాయకులు,**

**- రాజకీయ, ఆర్థిక,సామాజిక అభివృద్ధే ధ్యేయం**

**16 సెప్టెంబర్, 2025, (ముస్తాబాద్).**



ముస్తాబాద్ మండల మాదిగ నాయకులు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం లో జరిగే మాదిగల ఆత్మీయ సమ్మేళనం కు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగల ఆత్మీయ సమ్మేళనం ద్వారా వారిలో రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. అందరూ ఐక్యంగా ముందుకేగి అభివృద్ధి ఫలాలను పొందాలని, ప్రభుత్వాలకు తమ మనవిని ఈ కార్యక్రమం ద్వారా తెలియజెప్పాలని, దీనికై అందరూ కలిసి కట్టుగా పని చేయాలని అన్నారు.ఈ కార్యక్రమం లో ముస్తాబాద్ మండల మాదిగ నాయకులు పాల్గొన్నారు.

# మూడు రాచబాటలకు బాట వేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్

**వంతెనలు, రోడ్లతో కొత్త అభివృద్ధి రాశి కరీంనగర్‌కు**

**ప్రజల కలలకు రూపం అభివృద్ధి కొత్త దిశగా**

**ఎన్నోళ్ల వాంఛల సాధన కరీంనగర్ అభివృద్ధికి మూడు మణిహారాలు**

**గన్నేరువరం నుండి సిరికొండదాకా... రోడ్ల రజతబాట**



**కరీంనగర్ బ్యూరో,సెప్టెంబర్ 16,(ప్రజాజ్యోతి)** పోరాడి పోరాడి విసిగిపోయిన ప్రజల కల నెరవేరబోతే ఎలా ఉంటుందో సాధ్యం కాదనుకున్న పని సాధ్యమైందంటే ఎలా ఉంటుందో ఊహించని కల నిజమైతే ప్రజల ఆనందానికి అవధులుండవు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో గన్నేరువరం, కొత్తపల్లి, వేములవాడ,సిరికొండ, ఆర్నకొండ,మల్యాల ప్రాంతాల ప్రజల పరిస్థితి ఇప్పుడు సరిగ్గా అట్లాంటిదే.కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ చొరవతో ఈ మూడు ప్రాంతాలకు ఊహించని తీపి కబురు చేరింది. మానేరు నదిపై హైలెవల్ వంతెన నిర్మాణానికి రూ.77 కోట్లు, ఆర్నకొండ,మల్యాల డబుల్ రోడ్ విస్తరణ పనులకు రూ.50 కోట్లు, వేములవాడ,సిరికొండ రోడ్డుకు రూ.23 కోట్లు కేంద్రం ఆమోదం తెలిపింది. మొత్తం రూ.150 కోట్లు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికే కేటాయించడం విశేషం.

**గన్నేరువరం ప్రజల చిరకాల వాంఛ నెరవేరు**

దశాబ్దన్నర కాలంగా గన్నేరువరం ప్రజల డిమాండ్ మానేరు నదిపై హైలెవల్ వంతెన. ప్రతి ఎన్నికలకూ ఇది ప్రధాన అజెండాగా మారింది. ధర్నాలు, రాస్తారోకోలు, బంద్‌లు చేసినా ఫలితం లేకపోయింది. చివరికి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ సహకారంతో రూ.77 కోట్లు మంజూరు కావడంతో ఇప్పుడు కల నిజమవబోతోంది. వంతెన పూర్తవుతే దాదాపు 30 కి.మీ దూరం తగ్గి, రవాణా సౌకర్యం గణనీయంగా మెరుగుపడనుంది.

**ఆర్నకొండ,మల్యాల రహదారి విస్తరణ**

చొప్పదండి నియోజకవర్గంలోని ఆర్నకొండ నుండి మల్యాల క్రాస్ రోడ్డువరకు 35 కి.మీ రహదారి ఏళ్లుగా దారుణ స్థితిలోనే ఉంది. ప్రజలు ఎన్నోసార్లు ప్రభుత్వాన్ని కోరినా ఫలితం లేకుండా పోయింది. ఇప్పుడు సీఆర్ఐఎఫ్ పథకం కింద రూ.50 కోట్లు మంజూరు కావడంతో రహదారి డబుల్ లేన్‌గా మారబోతోంది. అర్నకొండ, రాగంపేట, ముత్యంపేటతోపాటు 15 గ్రామాల ప్రజలకు ఇది పెద్ద ఊరట.

**వేములవాడ,సిరికొండ రోడ్డుకు పచ్చజెండా**

వేములవాడ నుండి సిరికొండ వరకు రోడ్డు నిర్మాణం కూడా స్థానికుల 20 ఏళ్ల డిమాండ్. అనేకసార్లు ఆశలు వదులుకున్న ఈ రహదారి కోసం చివరకు కేంద్రం రూ.23 కోట్లు మంజూరు చేసింది. రోడ్డు నిర్మాణం పూర్తయితే కరీంనగర్,నిజామాబాద్ జిల్లాల మధ్య దగ్గరి మార్గం ఏర్పడి వాణిజ్య, పుణ్యక్షేత్ర ప్రయాణాలకు కొత్త రాచబాటగా మారబోతోంది.

**ప్రజల కృతజ్ఞతలు**

మానేరు వంతెన, ఆర్నకొండ,మల్యాల రోడ్డు, వేములవాడ,సిరికొండ రహదారులకు ఆమోదం లభించడంతో ప్రాంత ప్రజల సంతోషానికి అవధుల్లేవు. మీడియా, సోషల్ మీడియా వేదికగా ప్రజలు బండి సంజయ్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. "ఎన్నోళ్ల పోరాటానికి ఫలితం దొరికింది" అంటూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

**ప్రజల రుణం తీర్చుకుంటా బండి సంజయ్**

ఈ సందర్భంగా కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ,నా మీద నమ్మకం ఉంచి భారీ మెజారిటీతో గెలిపించిన కరీంనగర్ ప్రజల రుణం తీర్చుకోవడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నాను. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పనుల కోసం అన్ని పార్టీల నేతలతో కలిసి ముందుకు వెళ్తున్నాను" అని తెలిపారు.ఇకపై కేశవపట్నం,సైదాపూర్, కొడిమ్యాల, గోవిందారం, తాండ్రియాల, ఎల్లారెడ్డిపేట,ముస్తాబాద్ మార్గాల విస్తరణతోపాటు అనేక బ్రిడ్జి నిర్మాణ ప్రతిపాదనలను కూడా కేంద్రానికి పంపించినట్లు వెల్లడించారు. దశలవారీగా వాటిని కూడా మంజూరు చేయించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# బండి సంజయ్ చొరవ కరీంనగర్ అభివృద్ధికి 150 కోట్ల నిధులు

**బీజేపీ నాయకులు, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు**



**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 16, (ప్రజాజ్యోతి)** కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నరేంద్రమోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం నుండి వందల కోట్ల రూపాయల నిధులు తీసుకువస్తున్నారని బీజేపీ నాయకులు, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు తెలిపారు.మంగళవారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ, వికసిత్ భారత్ లక్ష్యంతో ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తోందని, ఇందులో భాగంగా తెలంగాణతో పాటు కరీంనగర్‌కు ప్రత్యేక ప్రాధాన్యం కల్పించబడుతోందని చెప్పారు. సిఆర్ఐఎఫ్ పథకం కింద కరీంనగర్ అభివృద్ధికి ఇటీవలే ?150 కోట్లు విడుదల కావడం గొప్ప విషయమని పేర్కొన్నారు.ఈ నిధులతో మానేరు పరివాహక ప్రాంతంలోని బావుపేట్ , పొత్తూర్ వంతెన నిర్మాణానికి 75 కోట్లు,చొప్పదండి మండలం ఆర్నకొండ గ్రామం %-% మల్యాల క్రాస్ రహదారికి ?50 కోట్లు, వేములవాడ,సిరికొండ మీదుగా నిజామాబాద్ రహదారి విస్తరణకు ?25 కోట్లు కేటాయించబడ్డాయని వివరించారు.ఎన్నో ఏళ్లుగా ప్రజలు ఎదురుచూస్తున్న ఈ రహదారుల విస్తరణకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రత్యేక చొరవ తీసుకోవడం పట్ల కరీంనగర్ ప్రజల తరపున ఆయనకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని సునీల్ రావు అన్నారు.అదనంగా, నగర త్రాగునీటి సమస్య పరిష్కారానికి అమృత్-1,2 పథకాల కింద భారీ నిధులు, రైల్వే ఓవర్‌బ్రిడ్జ్ నిర్మాణం, స్మార్ట్ సిటీ అభివృద్ధి, వంతెనలు, రహదారుల నిర్మాణం కోసం కూడా కేంద్రం నుండి వందల కోట్ల రూపాయలు తెప్పించారని గుర్తు చేశారు.ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కృషి వల్ల కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోంది. ప్రస్తుతం మంజూరైన రహదారుల పనులు పూర్తవగానే ప్రజల చిరకాల వాంఛ నెరవేరనుంది" అని మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు తెలిపారు.

# బండి సంజయ్ ని రాజకీయంగా ఎదుర్కోలేని కేటీఆర్

**క్షేత్రస్థాయిలో దిగ్విజయనేత బండి సంజయ్**

**కేటీఆర్ బెదిరింపులకు బండి సంజయ్ కుమార్ భయపడరు... దీటుగా జవాబు ఇస్తారు**

**బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్..**



**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 16, (ప్రజాజ్యోతి)** కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ రాజకీయ వ్యాఖ్య లను బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎదుర్కునే దమ్ము ధైర్యం లేకుండా పోయిందని, అందుకే బండి సంజయ్ కుమార్ పై పరువు నష్టం కేసు వేశారని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. మంగళవారం రోజున కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ బండి సంజయ్ కుమార్ కిందిస్థాయి నుండి అనేక రాజకీయ ఆటుపోట్లను ఎదుర్కొని నిలబడ్డ క్షేత్రస్థాయి దిగ్విజయ నేత అని తెలిపారు. కార్పొరేటర్ నుండి కేంద్రమంత్రి స్థాయికి వచ్చిన బండి సంజయ్ కుమార్ కు కేటీఆర్ కు రాజకీయంగా ఎంతో తేడా ఉందన్నారు. కెసిఆర్ కుమారుడిగా రాజకీయాల్లోకి వచ్చిన కేటీఆర్ నాడు అధికార అహంకారంతో ఎంతోమందిని దుర్భాషలాడారన్నారు. బండి సంజయ్ కుమార్ ను కేటీఆర్ వ్యక్తిగతంగా విమర్శించి, దుర్భాషలాడిన సందర్భాలు అనేకం ఉన్నాయన్నారు. బండి సంజయ్ కుమార్ వాస్తవ విషయాలు మాట్లాడితే కేటీఆర్ జీర్ణించుకోలేని స్థితిలో ఉన్నారని, అందుకే పరువు నష్టం దావా కేసులు వేశారని తెలిపారు. ముఖ్యంగా బండి సంజయ్ కుమార్ రాష్ట్ర అధ్యక్షుని హోదాలో ఉన్న సమయంలో నాటి బి ఆర్ ఎస్ పై చేసిన వ్యాఖ్యలకు గతంలో కేటీఆర్ పరువు నష్టం కేసు వేశారని , . నేడు కూడా అదే రీతిలో కేటీఆర్ మరొక పరువు నష్టం కేసు వేశారన్నారు. గతంలో వేసిన పరునష్టం కేసు కోర్టులో నిలబడలేదని, నేడు వేసిన కేసు కూడా అలాగే నీరుగారి పోతుందన్నారు. కేటీఆర్ రాజకీయ విమర్శలను, వ్యాఖ్యలను తట్టుకునే స్థితిలో లేరని , అందుకే పనికిమాలిన రాజకీయాలు చేస్తున్నారని ఆయన ఘాటుగా విమర్శించారు. కేటీఆర్ బెదిరింపులకు బండి సంజయ్ కుమార్ భయపడరని, దీటుగా బదులిస్తారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

# నిస్వార్థంగా పనిచేస్తూ ప్రజలకు విశిష్ట సేవలు అందించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**నిబంధనల ప్రకారం ప్రజలకు సకాలంలో సేవలు అందాలి**

**గ్రామ పరిపాలనా అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), సెప్టెంబర్-16:** నిస్వార్థంగా పనిచేస్తూ ప్రజలకు విశిష్ట సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నూతనంగా నియమించిన గ్రామ పరిపాలన అధికారులకు మంగళవారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రెవెన్యూ వ్యవస్థను గ్రామ స్థాయిలో బలోపేతం చేసేందుకు ప్రభుత్వం గ్రామాల్లో గ్రామ పరిపాలనా అధికారులను నియమించిందని తెలిపారు. మనం గ్రామాలలో చేసే ప్రతి పని ప్రజలు క్షుణ్ణంగా గమనిస్తారని, ప్రతి పని ఆన్ లైన్ లో నమోదవుతున్నందున ఎటువంటి అవకతవకలకు, నిర్లక్ష్యానికి పాల్పడ్డానికి ఆస్కారం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. గ్రామ పాలన అధికారులు కంప్యూటర్ పరిజ్ఞానం పెంచుకోవాలని, ప్రతి రిపోర్ట్ ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. భూ సమస్యల పరిష్కార సందర్భంగా క్షేత్రస్థాయి నివేదికలు తప్పనిసరిగా నేరుగా వెళ్లి పరిశీలించిన తర్వాత మాత్రమే రాయాలని ఫోన్ ద్వారా సమాచారం సేకరించి రిపోర్టు అందించడానికి వీలు లేదని కలెక్టర్ తెలిపారు. గ్రామ పాలన అధికారులు భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చేపట్టిన నూతన రెవెన్యూ చట్టం భూ భారతి ను పటిష్టంగా అమలు చేసేందుకు బాధ్యతతో పని చేయాలని, ప్రజల భూ సమస్యల



పరిష్కారం పట్ల, నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని, ఉత్తమ సేవలతో రెవెన్యూ శాఖకు, జిల్లాకు మంచి పేరు తేవాలని కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ శాఖ ప్రభుత్వంలో చాలా కీలకమని ప్రభుత్వ భూముల సంరక్షణ, ప్రైవేటు పట్టా భూముల నిర్వహణ, ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్ల జారి వంటి అనేక కీలక బాధ్యతలు మన వద్ద ఉంటాయని, నిబంధనల ప్రకారం ప్రజలకు మెరుగైన సేవలు సకాలంలో అందించాలని, ఎక్కడ అవకతవకలకు పాల్పడడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సిటిజన్ చార్ట్ ప్రకారం ప్రజలకు సకాలంలో సేవలు అందేలా చూడాలని, క్షేత్రస్థాయిలో గ్రామ పాలన అధికారులను నిరంతరం పర్యవేక్షిస్తామని అన్నారు. నేడు నియామక పత్రాలు పొందుతున్న అభ్యర్థులు వెంటనే విధులలో చేరాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు గంగయ్య, సురేష్, కలెక్టరేట్ ఏవో శ్రీనివాస్, నూతన గ్రామ పరిపాలన అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాపై సిఐ నిరంజన్ రెడ్డి కొరడా




**కరీంనగర్ క్రైం,సెప్టెంబర్ 16,ప్రజాజ్యోతి:** కరీంనగర్ రూరల్ పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్న అక్రమ రవాణాపై సిఐ ఎ.నిరంజన్ రెడ్డి కొరడా ఝులిపిస్తున్నారు.సీఐ బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ఇసుక అక్రమ రవాణా,గంజాయి స్మగ్లింగ్,మూడుముక్క లాట,అక్రమ మద్యం నిల్వలు, డ్రంక్ అండ్ డ్రైవ్ ల పై ప్రత్యేక దృష్టి సారిస్తూ అక్రమ దందాలను కట్టడి చేస్తూ ప్రజలనుండి ప్రశంసలు పొందుతున్నాడు,మంగళవారం ఇసుక అక్రమ రవాణా కేసు నమోదు చేసి ఇద్దరిని అరెస్టు చేసి రెండు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నారు.గొల్లపల్లి గ్రామానికి చెందిన పున్నా కుమార్(44),దుర్శేడ్ గ్రామానికి చెందిన పుడారి కరుణాకర్(34) గొల్లపల్లి శివారులోని వాగు నుండి అనుమతి లేకుండా ఇసుక తరలిస్తుండగా గోపాల్పూర్ చౌరస్తాలో ఇద్దరినీ ట్రాక్టర్లతో సహా పట్టుకొని కోర్టులో హాజరు పరిచారు,ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తరలింపు, విక్రయం చేసిన వారిపై కఠినంగా చర్యలు తీసుకుంటామని అనుమతి లేకుండా ఇసుకను తరలించడం,అక్రమంగా నిల్వ చేయడం వంటి కార్యకలాపాలను నిరోధించేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు,

# వ్యవసాయ పొలంలో విద్యుత్ వైర్ చోరీ కేసు నమోదు

**ఎల్లారెడ్డిపేట ప్రజా జ్యోతి (సెప్టెంబర్ 16)**

ఎల్లారెడ్డిపేట మండలంలోని సింగారం గ్రామ శివారులో బంగ్లా ధర్మ గౌడ్ అనే వ్యక్తి వ్యవసాయ పొలం వద్ద విద్యుత్ వైరు చోరీ కి గురైనట్టు బాధితుడు పోలీస్ స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎల్లారెడ్డిపేట ఎస్సై రాహుల్ రెడ్డి తెలిపారు. తన వ్యవసాయ పొలానికి నీరు అందించేందుకు సుమారు 30 వేల రూపాయల వరకు విలువగల విద్యుత్ మోటార్ ను బంగ్లా ధర్మ గౌడ్ అమర్చాడని ఆదివారము సాయంత్రము గుర్తుతెలియని వ్యక్తులు విద్యుత్ వైర్లు చోరీకి గురైనట్లు గుర్తించి బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై రాహుల్ రెడ్డి తెలిపారు.

# గొర్రె పిల్ల దొంగతనం కేసు నమోదు చేసిన పోలీసులు

**ఎల్లారెడ్డిపేట ప్రజా జ్యోతి (సెప్టెంబర్ 16)**



ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లి గ్రామ శివారులో గొర్రె పిల్ల దొంగ తనం జరిగిందని గొర్రె బాలమణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు గొర్రె పిల్ల దొంగతనం కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాహుల్ రెడ్డి తెలిపారు .గొల్లపల్లి గ్రామంలో మంగళవారం ఉదయం 10 సమయములో గొర్రెల మంద నుండి గొర్రెలు చూడగా అందులోని ఆరువేల రూపాయల విలువ గల గొర్రెపిల్ల కనిపించలేదని ఆ గొర్రెపిల్లను ఎవరు గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించారని బాధితురాలు, ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాహుల్ రెడ్డి తెలిపారు.

## విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే

**ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 16**



విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులు లేనని వారి సేవలు వెలకట్టలేనివని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హా ల్లో సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా మండలం నుండి వివిధ పాఠశాలలో పనిచేస్తున్న 16 మంది ఉపాధ్యాయులు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు వీరిని మంగళవారం రోజున మండల విద్యాధికారి సిరిమల మహేష్ ఆధ్వర్యంలో శారవా పూలమాలలు మేమేంట్ ప్రశంస పత్రాలతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ తహసిల్దార్ జగదీశ్వర్ రావు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజన వీణ సదయ్య వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి వైస్ చైర్మన్ రాజమల్లు ఉపాధ్యాయ బృందం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకంతో పల్లెదు అభివృద్ధి

**ఏపీ డి సత్యనారాయణ**

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 16**



మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంతో పల్లెదు అభివృద్ధి చెందుతున్నాయని ఉపాధి హామీ ఏపిడి సత్యనారాయణ అన్నారు కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ సమావేశం మందిరంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం 15వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమాన్ని మంగళవారం రోజున నిర్వహించారు అనంతరం గ్రామాల్లోని చేసిన పనిలను తనిఖీ చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పూర్ణచందర్రావు ఏపీవో మంజుల టెక్నికల్ అసిస్టెంట్లు శ్రీనివాస్ మమత అధికారులు బాలు శారద హరికృష్ణ పవన్ టెక్నికల్ అసిస్టెంట్లు శ్రీనివాస్ మమత వివిధ గ్రామాల సెక్రటరీలు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు

### దేశప్రజల ప్రయోజనం కోసమే

## జీఎస్టి స్లాబుల తగ్గింపు

**జీఎస్టీ ప్రచార అభియాన్ కన్వీనర్ అమరగాని ప్రదీప్**

**పెద్దపల్లి జిల్లాప్రతినిధి, (ప్రజా జ్యోతి), సెప్టెంబర్16:**



దేశప్రజలకు పెద్దమొత్తంలో ప్రయోజనం కలిగించాలనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం జిఎస్టి స్లాబులను కుదించిందని నెక్స్ట్ జెన్ జిఎస్టి ప్రచార అభియాన్ జిల్లా కన్వీనర్ అమరగాని ప్రదీప్ కుమార్ తెలిపారు. నెక్స్ట్ జెన్ జిఎస్టి ప్రచార అభియాన్ జిల్లా కన్వీనరుగా ఎన్నికైన ప్రదీప్ మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా జిఎస్టి స్లాబుల తగ్గింపు ద్వారా ప్రజలకు కలిగే ప్రయోజనాలు, ఆర్థిక స్థిరత్వంపై దాని ప్రభావం గురించి అవగాహన కల్పిస్తామన్నారు. జిల్లాలో ఈ ప్రచారాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు పటిష్టమైన కమిటీ నియమించడం జరిగిందని ప్రదీప్‌తెలిపారు. కమిటీలో సభ్యులుగా కోమళ్ళ మహేష్ (7013587729), మత్స్యగిరి రాము (7997435061), గుడ్లవెంకటేష్ (9676047573) నియమితులయ్యారని పేర్కొన్నారు. తమ నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. జి ఎస్ టి స్లాబుల వల్ల దేశ ప్రజలకు కలిగే లాభాల గురించి అవగాహన కోసం 9441135425 నంబరును సంప్రదించవచ్చునని ప్రదీప్ కుమార్ తెలిపారు.

## యూరియా కోసం రోడ్డెక్కిన రైతులు



కోనరావుపేట: సెప్టెంబర్.16(ప్రజా జ్యోతి) యూరియా కోసం రైతులు రాస్తారోకో చేపట్టారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామంలో మంగళవారం రైతులు యూరియా కోసం రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేశారు. ప్రతి ఏటా తమ గ్రామానికి వంద టన్నుల యూరియా అవసరముంటుందని రైతులకు సరిపడా యూరియా ఇవ్వడం లేదని రైతులు వాపోయారు. చాలామంది రైతులకు ఇప్పటివరకు గ్రామంలో యూరియా బస్తా కూడా అందలేదని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వం స్పందించి రైతులకు సరిపడా యూరియాను అందించాలని రైతులు ముత్యాల కిషన్ రెడ్డి,జవ్వాజి రాజు గౌడ్ రైతులు కోరారు.

## మోడల్ స్కూల్ విద్యార్థుల పారిశ్రామిక సందర్శన

**ఇల్లందకుంట,సెప్టెంబర్16( ప్రజాజ్యోతి):**
ఇల్లందకుంట మండలం టేకుర్తి మోడల్ స్కూల్ జూనియర్ కాలేజీ విద్యార్థులు వొకేషనల్ అకడమిక్ ప్లాన్‌లో భాగంగా మంగళవారం ఇండస్ట్రియల్ సందర్శన చేశామని ప్రిన్సిపల్ అయిలయ్య తెలిపారు.. కరీంనగర్ లోని టోనీ అండ్ గాయ్ ఎస్సెన్షుల్ ని వృత్తివిద్యపై ఇంటర్ విద్యార్థులు అవగాహన కోసం సందర్శించినట్లు పేర్కొన్నారు. పాఠశాలలో సాధారణ తరగతులతో పాటు, వృత్తి విద్యా కోర్సులలో బ్యూటీ అండ్ వెల్నెస్, ఐ టీ తరగతులు కూడా నిర్వహిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో ఇంచార్జి ప్రిన్సిపాల్ తిరుపతి రెడ్డి ఒకేషనల్‌టీచర్స్ విద్యార్థులు పాల్గొన్నారు.




# స్వర్ణకారుల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తా

### - పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు



**పెద్దపల్లి జిల్లాప్రతినిధి, (ప్రజాజ్యోతి) సెప్టెంబర్16:**
వెండి, బంగారం వృత్తిలో రాణిస్తున్న స్వర్ణకారుల సమగ్ర అభివృద్ధికి తోడ్పాటునందిస్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. మంగళవారం సిరి ఫంక్షన్ హాలులో వెండి, బంగారు వర్తక సంఘం నూతన కమిటీ ప్రమాణస్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ, స్వర్ణకార భవన అభివృద్ధికి రూ. 15లక్షల వరకు నిధులు మంజూరు చేయిస్తానని వేదిక మీదుగా హామీ ఇచ్చారు. స్వర్ణకారుల ప్రయోజనం చేకూరేలా రాష్ట్ర ప్రభుత్వం సైతం పలు కార్యక్రమాలను చేపట్టడానికి సిద్ధంగా ఉందన్నారు. అనంతరం నూతన అధ్యక్షుడు రంగు శ్రీనివాస్ మాట్లాడుతూ, తన నియామకానికి సహకరించిన కులబాంధవులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రంగు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దేవరకొండ రాజు, కోశాధికారి బాణాల లక్ష్మణ్, గౌరవాధ్యక్షులు కాసర్ల నరసింహాచారి, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వంగల రమేష్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు గుగ్గిల రవీంద్రచారి, పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షుడు విజయగిరి శ్రీనివాస్, ఎర్రోజు రాజేంద్రప్రసాద్, శ్రీరామోజు రాజు, చంద్రమౌళి, పొలాస సత్యనారాయణ, ప్రభాకర్, జిల్లా, రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను ప్రభుత్వానికి తెలిపే వారధులే జర్నలిస్టులు

### - బిఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు రాజ్ కుమార్.. - ప్రెస్ క్లబ్ కార్యవర్గానికి ఘన సన్మానం..

**పెద్దపల్లి జిల్లాప్రతినిధి, (ప్రజాజ్యోతి) సెప్టెంబర్16:**



ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధులుగా ప్రజా సమస్యల పరిష్కారంలో జర్నలిస్టులు చూపుతున్న చొరవ వెలకట్టలేనిదని భారత రాష్ట్ర సమితి పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్ అభిప్రాయం వ్యక్తం చేశారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం పట్టణ నాయకులతో కలిసి ప్రెస్ క్లబ్ లో సన్మానించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ, ప్రత్యేకరాష్ట్ర ఉద్యమంలో తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయంపై అక్షరూపంలో యుద్ధంచేసి ఉద్యమానికి చేయూతనందించారని గుర్తు చేశారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలను, అక్రమాలను వార్తల రూపంలో తెలియజేయడానికి, అనుక్షణం వార్త సేకరణ కోసం పరితపించే నిత్యాన్వేషులు పాత్రికేయులని తెలిపారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడ్ల శ్రీనివాస్ (సాక్షి), ప్రధాన కార్యదర్శి కొల్లూరి గోపాల్ (టివి5), ఉపాధ్యక్షులు బెజ్జంకి నరేష్ (ప్రజాదర్బార్), కోశాధికారి ఆరెల్లి మల్లేష్ (వార్తా), సహాయ కార్యదర్శులు ఆర్కూట మల్లేష్ యాదవ్ (నమస్తే తెలంగాణ), కత్తెర్ల తిరుపతి యాదవ్ (టిన్యూస్) కార్యవర్గ సభ్యులు తిర్రి శంకర్ గౌడ్ (99న్యూస్), నగునూరి శ్రీనివాస్ (మన తెలంగాణ), కొయ్యడ తిరుపతి (నమస్తే తెలంగాణ), మాచర్ల వంశీ క్రిష్ణ (ఐన్యూస్), మర్రి సతీష్ రెడ్డి (సాక్షి), తూర్పాటి శ్రీనివాస్ (నమస్తే తెలంగాణ) ప్రెస్ క్లబ్ ఎన్నికల అధికారి ఎర్రోజు వేణుగోపాల్ ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ నాయకులు పెంచాల శ్రీధర్, ఖదీర్ ఖాన్, పెద్ది వెంకటేష్, రామగిరి చంద్రమౌళి, పహిముద్దీన్, వెన్నం రవీందర్, ముత్యం లక్ష్మణ్ గౌడ్, కుక్క మనోజ్ కుమార్, మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులలో ఉన్న నైపుణ్యాలను పెంచేందుకే టిఎల్ఎం మేళా

**ప్రాథమిక విద్య బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలి..**

**ఎస్ఈఆర్ టి డైరెక్టర్ గాజర్ల రమేష్**

**టిఎల్ఎం మేళాను సందర్శించి అభినందనలు..**

**చిగురుమామిడి సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి)**
విద్యార్థులకు సులభతరంగా అర్థమయ్యేలా బోధించేందుకు వీలుగా ఉపాధ్యాయుల్లో నైపుణ్యాలను పెంచేందుకే టిఎల్ఎం మేళాను నిర్వహిస్తున్నమని,ప్రాథమిక విద్య బలోపేతానికి ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలని ఎస్ఈఆర్ టీ డైరెక్టర్ గాజర్ల రమేష్ పిలుపునిచ్చారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,భవిత కేంద్రం,మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాథమిక స్థాయిలో విద్యా బోధనకై ఏర్పాటు చేసిన ఆక్సిలరేషన్ లెర్నింగ్ (ఏఎక్స్ఎల్) ల్యాబ్ ను పరిశీలించారు. అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,భవిత కేంద్రంలోదివ్యాంగులకు అందిస్తున్న సేవలను ఐఈఆర్పి,ఫిజియోథెరపీ డాక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. అలాగే చిగురుమామిడి మండల కేంద్రంలో ఫంక్షన్ హాల్ నిర్వహిస్తున్న మండల స్థాయి టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ (టిఎల్ఎం) మేళాను జిల్లా విద్యాధికారి శ్రీరామ్ మొండయ్య లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా టీ ఎల్ ఎం లను ఏ విధంగా ఉపయోగిస్తున్నారో ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అలాగే టిఎల్ఎం ఉపయోగించడం ద్వారా విద్యార్థులలో ఎలాంటి విద్య



సామర్థ్యాలు పెంపొందుతాయని వారిని అడిగి తెలుసుకున్నారు. ఉత్తమ ప్రదర్శన కనబరిచిన ఉపాధ్యాయులను అభినందించారు. హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, తహసిల్దార్ ముద్దసాని రమేష్,ఎంపీడీవో బాస మధుసూదన్ లు ముఖ్యఅతిథిగా హాజరై టిఎల్ఎం మేళాను ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్టోరల్ అధికారి అశోక్ రెడ్డి,మండల విద్యాధికారి పావని, మండల నోడల్ అధికారి రాజయ్య,చిగురుమామిడి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ ఇర్షాద్,ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు,ఆయా ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు,ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు, సిఆర్పిలు నాయకులు చిట్టమల్ల రవీందర్,పూల లచ్చిరెడ్డి,జిల్లెల్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుపై అక్రమ కేసులు ఎత్తివేయాలి

## పెద్దపల్లి ప్రెస్ క్లబ్ అధ్వర్యంలో ఆందోళన

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), సెప్టెంబర్ 16:**
టీ న్యూస్ ఖమ్మం జిల్లా ప్రతినిధి సాంబ శివ రావు మీద పెట్టిన అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ పెద్దపల్లి ప్రెస్ క్లబ్ అధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. పెద్దపల్లి అమరవీరుల స్తూపం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. జర్నలిస్టుల ఆందోళనకు సీపీఐ నాయకులు మద్దతు పలికి ప్రభుత్వానికి వ్యతిరేఖంగా నినాదాలు చేశారు. ఈసందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ.... ప్రజా సమస్యలను ఎత్తి చూపుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేసే జర్నలిస్టుల మీద ప్రభుత్వం కుట్ర పూరితంగా కేసులు పెట్టడాన్ని ఖండించారు. జర్నలిస్టుల మీద కేసుకు పెట్టడం అంటే ఆర్టికల్ 19 హరించడమే అవుతుందని అన్నారు. టీ న్యూస్ ఖమ్మం ప్రతినిధి సాంబ శివ రావు మీద కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కొల్లూరి గోపి, ఐజేయూ నేషనల్ కౌన్సిల్ మెంబర్లు అంకరీ ప్రకాష్, కాల్వ రమేష్, ఉపాధ్యక్షులు బెజ్జంకి నరేష్, తిర్రీ తిరుపతి, సహాయ




కార్యదర్శి ఆర్కుటి మల్లేష్, కత్తెర్ల తిరుపతి, తిర్రీ శంకర్, మర్రి సతీష్ రెడ్డి, ముద్దసాని సమ్మయ్య, ఎర్రోజు వేణుగోపాల్, కొయ్యడ తిరుపతి, సాభిర్ పాషా, తూర్పటి శ్రీనివాస్, తొట్ల తిరుపతి, నల్లపూ తిరుపతి, మాచర్ల వంశీ, ఇజ్జగిరి వెంకటేష్, కత్తెర్ల చందర్, మేకల సంతోష్, రామకృష్ణ, జర్నలిస్టుల పాల్గొన్నారు. సిపిఐ జిల్లా నాయకులు తాండ్ర సదానందం, సీపెల్లి రవీందర్, బీ ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు యూపీ రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# ర్యాగింగ్ చట్ట రీత్యా నేరం దీని వల్ల భవిష్యత్తు నాశనం అవుతుంది

**ఉత్తమ విద్యార్థులుగా ఎదిగి జిల్లా నర్సింగ్ కళాశాలకు మంచి పేరు తీసుకురావాలి**

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**జగిత్యాల,సెప్టెంబర్ 16,ప్రజాజ్యోతి**
జగిత్యాల పట్టణంలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థులకు ర్యాగింగ్ వల్ల కలిగే దుష్పరిణామాలపై ఐయంఏ హాల్ లో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ హాజరై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ విద్యార్థులు ర్యాగింగ్ వంటి అనైతిక చర్యలకు పాల్పడకూడదని, అలా జరిగితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. విద్యార్థులు స్నేహపూర్వక వాతావరణంలో చదువుకోవాలని, ఒకరికి ఒకరు సహకరించుకోవాలని పిలుపునిచ్చారు. సీనియర్లు జూనియర్లకు ప్రోత్సాహం, మార్గనిర్దేశం చేయాలని కానీ భయపెట్టరాదని సూచించారు.ర్యాగింగ్ చేయడం ఒక పెద్ద నేరమని, అది బాధిత విద్యార్థుల మానసిక స్థితిపై తీవ్ర ప్రభావం చూపుతుందని, ర్యాగింగ్ చేయడం వల్ల ఎంతోమంది విద్యార్థులు తమ చదువు, భవిష్యత్తు కోల్పోయిన సంఘటనలు ఉన్నాయని గుర్తు చేశారు. అలాంటి పరిస్థితులు జగిత్యాల జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లోనూ జరగకూడదని స్పష్టం చేశారు.ర్యాగింగ్ నిరోధక చట్టం ప్రకారం ర్యాగింగ్‌లో పాల్గొన్న విద్యార్థులపై క్రిమినల్ కేసులు, జైలు శిక్ష, కాలేజీ నుండి



బహిష్కరణ, స్కాలర్షిప్ రద్దు, ఉద్యోగ అవకాశాలు కోల్పోవడం వంటి తీవ్ర శిక్షలు తప్పవని విద్యార్థులకు వివరించారు.కళాశాల ప్రాంగణం సురక్షితంగా ఉండేందుకు ప్రతి విద్యార్థి సహకరించాలని, ర్యాగింగ్ అనే దుష్ప్రవర్తనకు చెక్ పెట్టి స్నేహపూర్వక వాతావరణంలో చదువు కొనసాగించాలని సూచించారు. ఎవరైనా ర్యాగింగ్ బాధితులుగా మారితే ఎలాంటి భయం లేకుండా వెంటనే 100 నంబర్‌కు ఫోన్ చేయాలని లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు. అదేవిధంగా కళాశాలలో యాంటీ ర్యాగింగ్ కమిటీ లు ఏర్పాటు చేయాలని అధ్యాపకుల కు సూచించారు.ఈ సందర్భంగా ఎస్పి విద్యార్థులను ప్రశ్నలు అడిగి ర్యాగింగ్ వల్ల కలిగే పరిణామాలపై అవగాహనను పరీక్షించారు. సరైన సమాధానాలు చెప్పిన విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు అందజేశారు.

## ఎమ్మెల్యే చే యాత్రదానం పోస్టర్ ఆవిష్కరణ




**జగిత్యాల, సెప్టెంబర్16, ప్రజాజ్యోతి**
తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వారు నూతనంగా చేపట్టిన యాత్ర దానం కార్యక్రమంలో భాగంగా యాత్ర దానం పోస్టర్ ను జగిత్యాల ఎమ్మెల్యే నివాసం లో ఆవిష్కరించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో డిఎం కల్పన ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు

## గణేశ నవదుర్గా మండలి దుర్గా శరన్నవారాత్రోత్సవాల ఆహ్వాన కరపత్రిక ఆవిష్కరణ

**కోరుట్ల సెప్టెంబర్ 16 ప్రజాజ్యోతి ప్రతినిధి**



జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని గణేశ నవదుర్గా మండలి త్రిశక్తి ఆలయ సేవా సమితి ఆధ్వర్యంలో దుర్గా శరన్నవరాత్రోత్సవ కరపత్రాలను మండలి సభ్యులు మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దేవి నవరాత్రులు అత్యంత వైభవంగా జరుపుకోవాలని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దేవి నవరాత్రులు విజయవంతం చేయాలని కోరారు. గణేష నవదుర్గా మండలి త్రిశక్తి ఆలయ సేవాసమితి అధ్యక్షులు కటుకం గణేష్, ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్ లు మాట్లాడుతూ దుర్గా శరన్నవరాత్రోత్సవాలు ఈ నెల 22,వ తేదీ నుండి ప్రారంభమై అక్టోబర్ 02 న ముగుస్తాయని తెలిపారు. 26,వ తేదీ శుక్రవారం రోజున పంచమి బోనాలు నిర్వహిస్తామని, శనివారం రోజున లక్ష గాజుల అర్చన, సోమవారం రోజున సరస్వతి పూజ సందర్భంగా సామూహిక అక్షయభ్యాసాలు ఉంటాయని, అలాగే మంగళవారం రోజున దుర్గాష్టమి సందర్భంగా చండి హవనం, లక్ష పుష్పార్చన అనంతరం అన్నదాన కార్యక్రమం ఉంటుందని వారు తెలిపారు.

## నాటు సారా విక్రయించిన వ్యక్తిపై కేసు నమోదు

**కోనరావుపేట ఎస్సై కే ప్రశాంత్ రెడ్డి**

**కొనరావుపేట: సెప్టెంబర్.16(ప్రజాజ్యోతి)**
కోనరావుపేట మండలం నిజామాబాదు గ్రామానికి చెందిన తాళ్లపెల్లి లచ్చయ్య తండ్రి నర్సయ్య గుగులోతు ప్రమీల లచ్చపేట తండాకు చెందిన ఇద్దరు వ్యక్తులు ప్రభుత్వం చే నిషేధించబడిన సారాయిని తక్కువ ధరకి కొనుగోలు చేసి దాన్ని గ్రామ ప్రజలకు అధిక ధరకు విక్రయిస్తున్నాడని పోలీసులకు సమాచారం తెలవడంతో ఎస్సై కె ప్రశాంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఏఎస్ఐ లక్ష్మణ్ కానిస్టేబుల్ రవి తో మంగళవారం ఉదయం ఐదు గంటలకు లచ్చయ్య ఇంటిలో దాడి చేయగా అతని వద్ద నుండి ఐదు లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకొని తాళ్లపెల్లి లచ్చయ్య గుగులోతు ప్రమీల పైకేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై కే ప్రశాంత్ రెడ్డి తెలిపారు అలాగే గ్రామాల్లో ఎవరైనా ప్రజల అనారోగ్యానికి కారణమయ్యే నిషేదిత నాటు సారాయి లాంటివి తాయారు చేసినా, అమ్మినా వారిపైన కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై ప్రశాంత్ రెడ్డి హెచ్చరించారు.

## జగిత్యాల శాసనసభ్యులు డా.ఎం. సంజయ్ కుమార్ ని కలిసిన గ్రామ పాలన అధికారులు

**జగిత్యాల టౌన్, సెప్టెంబర్ 16,ప్రజా జ్యోతి :**



ఇటీవలే బాధ్యతలు స్వీకరించిన గ్రామ పాలన అధికారులు (జి పి ఓ) జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్‌ని వారి నివాసం లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చన్ని అందజేసి శాలువా తో సత్కరి ంచారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి శుభా కాంక్షలు తెలిపి, ప్రజలకు మెరుగైన సేవలు అందించే విదంగా కృషి చేయాలని,ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టిఎన్జీఓ జిల్లా అధ్యక్షులు నాగేందర్ రెడ్డి మరియు ట్రెసా జిల్లా అధ్యక్షులు ఎండీ.వకీల్ , జీపీఓ లు బంద తిరుపతి, మనోజ్, సుదర్శన్, జగతి, కిషన్, జితేందర్, మరియు ఇతర జీపీఓ లు పాల్గొన్నారు.

## ఓజోన్ పరిరక్షణ కరపత్రిక ఆవిష్కరణ



**జగిత్యాల, సెప్టెంబర్16,ప్రజాజ్యోతి**
జగిత్యాల పట్టణం లోని గీతభవన్ ఆధ్యాత్మిక కేంద్రంలో అంతర్జాతీయ ఓజోన్ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం రూపొందించిన కరపత్రాలను జగిత్యాలలో గత 18 రోజులుగా శ్రీమద్ అష్టాదశ పురాణాలను అందించిన బుర్రా భాస్కర శర్మ , జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై కరపత్రాలను ఆవిష్కరించారు ఓజోన్ పొరను ఎలా కాపాడుకోవాలో మనమే ఎలా నాశనం చేసుకుంటున్నాము అనే విషయాలను భాస్కర శర్మ , డాక్టర్ శ్రీనివాస్ విచ్చేసినటువంటి భక్తులకు క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పౌరాణికులు బుర్రా భాస్కర శర్మ, డిప్యూటీ డి.యం. హేచ్.ఓ, డాక్టర్ శ్రీనివాస్, గీతా భవన్ కార్యదర్శి, పంపట్టి రవీందర్, కరపత్ర రచయిత, సామాజిక కార్యకర్త, తవుటు రామచంద్రం, భక్తులు మూతలు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల జైలర్‌కు శుభాకాంక్షలు తెలిపిన మిత్ర బృందం

**జగిత్యాల, సెప్టెంబర్ 16, ప్రజాజ్యోతి**




2025 సెప్టెంబర్ 12 శుక్రవారం రోజున హైదరాబాద్ లో జరిగిన 7 వ అల్ ఇండియా జైలర్ల డ్యూటీ మీట్ లో పాల్గొని బంగారు పథకం సాధించిన స్థానిక స్పెషల్ సబ్ జైల్ జగిత్యాల జైలర్ మొగిలేష్ ని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన మిత్ర బృందం.